05ATP04_05ATP04.qxd 04-02-2026 PM 11:37 Page 1



## విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని చుక్కలూరు ప్రణతి అగస్త్య సైన్స్ ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్ నిర్వహించిన సైన్స్ ప్రాజెక్టులో 175 మందిలో ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్‌ఐని సన్మానించిన టిడిపి నాయకులు



ఎస్‌ఐ సురేంద్రబాబును సన్మానిస్తున్న టిడిపి నాయకులు

పుట్లూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పుట్లూరు మండల నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన సురేంద్రబాబును బుధవారం మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్‌ఐని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చవ్వా కులశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రాజు, చెన్నారెడ్డి, రంగయ్య, రామచంద్ర, గోపాల్‌రెడ్డి, ఎర్రప్ప, శీనా, కులాంధర్‌రెడ్డి, తిప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీపై గ్రామసభ



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పుట్లూరు మండలం చింతకుంట గ్రామంలోని ఆర్డీటి స్కూల్‌లో ఉపాధిహామీ సామాజిక తనిఖీపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు జరిగిన ఉపాధిహామీ, పంచాయతిరాజ్, హౌసింగ్ పనులపై గత మూడురోజులు సామాజిక తనిఖీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనులను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ చేసిన పనులపై డిఆర్‌పి భారతి గ్రామసభలో వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌పి మాట్లాడుతూ కందికాపుల గ్రామ పంచాయతీలో దాదాపు 78 లక్షలు రూపాయలు పనులు చేయడం జరిగిందన్నారు. వీటన్నింటిని పరిశీలించడం జరిగిందన్నారు. కూలీలు ఉపాధిహామీ పనులకు వెళ్ళారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు నరేంద్ర, వెంగళరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రంగనాథ, సిఐ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ ముని, ఉపాధిహామీ శ్రామికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన పాసుపుస్తకాలు పంపిణీ

యల్లనూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని తిరుమలాపురం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ రాము రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే పూర్తి అయిన గ్రామాల రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామాంజులరెడ్డి. టిడిపి నాయకులు శ్రీనివాసులరెడ్డి. రమణారెడ్డి, విఆర్ఒ షబానా, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో చిన్నారి మృతి



మృతి చెందిన చిన్నారి

యల్లనూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని 85 నిట్టూరు గ్రామంలోని ఎస్‌సి కాలానికి చెందిన ఓబులేసు, అనితల 3 నెలల కుమార్తెకు హెల్త్ సెంటర్‌లో ఇంజెక్షన్ వేస్తే వికటించి పాప మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. పిల్లలు మొదటి ఇంజెక్షన్ కోసం సబ్ సెంటర్‌కు వెళితే అక్కడ సిబ్బంది ఇంజెక్షన్ వేసిన తరువాత పాపకు వాంతులు విరేచనాలు అయ్యాయి. దీంతో పాపను తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్లే సరికి పాప మృతి చెందింది. అక్కడి సిబ్బంది వల్ల పాప మృతి చెందిందని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్‌ను వివరణ కోరగా ఆ పాపతో పాటు మరో 5 మందికి సేమ్ ఇంజెక్షన్ వేశామని ఎవరికి ఏమి జరగలేదని ఆయన తెలిపారు.

## ఛలో విజయవాడకు బయల్దేరి వెళ్లిన్న ఎంప్లాయిూస్ యూనియన్ నాయకులు

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఏపి జెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ సూచనల మేరకు గురువారం జరిగే మహా సభ విజయవంతం కోసం బుధవారం రాత్రి ఛలో విజయవాడ కార్యక్రమానికి కదిరి ఏపిఎస్ ఆర్టిసి డిపో నుంచి నాయకులు బయల్దేరి వెళ్లారు. ఏపి జెఎసి అమరావతి సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.వైపి.రావు ఆధ్వర్యంలో ఎంప్లాయిూస్ యూనియన్ పుట్టపర్తి జిల్లా జాయింట్ కార్యదర్శి శంకరప్ప, కదిరి డిపో కార్యదర్శి ఎం.కొండారెడ్డి, కోశాధికారి సున్నీధర్‌స్వామి, ప్రచార కార్యదర్శి కె.హరికుమార్‌ల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పేచెర్లలో ఎస్‌ఐ పల్లెనిద్ర

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు బుధవారం పెద్దవడుగూరు మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన అప్పేచెర్లలో ఎస్‌ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పల్లెనిద్ర చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో ఎటువంటి కక్షలకు వెళ్ళరాదని ప్రశాంతమైన జీవితం గడపాలని గొడవలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ గురించి వివరించారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన ఏఆర్ పికెట్‌ను తనిఖీ చేశారు.

## మహాశివరాత్రి మహోత్సవానికి ఎమ్మెల్యే జె.సికి ఆహ్వానం



ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 15న నిర్వహించనున్న మహాశివరాత్రి మహోత్సవానికి హాజరుకావాలని ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు బుధవారం జె.సి నివాసంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందచేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, సభ్యులు చవ్వా రంగ నాథరెడ్డి, అర్చకులు రవిశర్మ, గిరిశర్మ, నందుస్వామి పాల్గొన్నారు.

## కాలభైరవ విగ్రహం ఏర్పాట్లను పరిశీలించిన జె.సి



కాలభైరవుని విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో వున్న స్మశానంలో ఏర్పాటు చేసిన కాలభైరవస్వామి విగ్రహం ఏర్పాట్లను బుధవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. స్మశానవాటిలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా వివిధ అభివృద్ధి పనులను చేపట్టారు. ఇందులో భాగంగా కాలభైరవస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. త్వరలో కైలాస మోక్ష దామం యొక్క రూపు రేఖలు మారనున్నాయని జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కారానికై విద్యుత్ అదాలత్

- చైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజినేయ మూర్తి



వినియోగ దారుల సమస్యలు వింటున్న చైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజినేయమూర్తి

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

వినియోగదారులు దీర్ఘకాలికంగా ఎదు ర్కొంటున్న విద్యుత్ సమస్యలు పరిష్కా రానికై విద్యుత్ అదా లత్ నిర్వహిస్తు న్నట్లు చైర్‌పర్సన్ వి.శ్రీనివాస ఆంజినేయమూర్తి (రిటైర్డ్ న్యాయమూర్తి పేర్కొన్నారు. బుధ వారం పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ అదాలత్ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజినేయమూర్తి, ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస్‌బాబు, స్వాతంత్ర్య సభ్యులు విజయలక్ష్మి, స్థానిక విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణదేవలు పాల్గొన్నారు. విద్యుత్ అదాలత్‌లో 16 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో రైతులు వ్యవసాయ కనెక్షన్లకు సంబంధించి డిపిలు, గృహాలపైన లైన్లు వెల్లడం వంటి సమస్యలపై దరఖాస్తులు వచ్చాయన్నారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజినేయమూర్తి తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏడిలు, ఏఈలు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్‌ఈజీఏ ఆత్మను చంపేసిన విబిజి రాంజీ

రాయలసీమ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాజశేఖర్



రాయలసీమ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాజశేఖర్

పెనుకొండ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

ప్రతిచేతికి పని ఇవ్వాలి - చేసిన పనికి న్యాయమైన వేతనం ఇవ్వాలి" అనే నినాదంతో ఉపాధి హక్కుకోసం దేశంలో కార్మిక, కర్షక సంఘాలు, ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు అనేక సంవత్సరాలుగా చేసిన ఉద్యమాల వల్ల అప్పటి యూపీఏ ప్రభుత్వం అమలుచేసిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు గౌరవప్రదమైన వేతనం అందిస్తూ ఆర్థికంగా ఆదుకున్న ఈ పథకం అమలై 20 సంవత్సరాల తర్వాత ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఈజీఏ స్థానంలో సంస్కరణల పేరిట ˘వికసిత్ భారాత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్ వి బి జి రామ్ జి చట్టాన్ని పార్లమెంటులో చర్చకు కూడా రానీయకుండా ఏకపక్షంగా ఆమోదించి 2015లో పార్లమెంటులో ప్రధాని మోదీ ఎన్‌ఆర్‌ఈజీఏ చట్టంపై చేసిన ఎగతాలి మాటలను నిజంచేసారు అని రాయలసీమ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. పేదల పక్షాన వున్నఒక శక్తివంతమైన చట్టాన్ని, దాని ఆత్మను చంపేసి రాంజీని తీసుకురావడం నయాఉదారవాద ఆర్థిక విధానాలవల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న గ్రామీణ పేద ప్రజలను మోడీ అవమానించినట్లయింది. విబిజి రామ్‌జి చట్టం ద్వారా ప్రవేశపెట్టిన మార్పులు స్పష్టమైన వెనుకడుగుగా కనిపిస్తాయి. ఈ చట్టం ద్వారా ఏడాదికి 100 రోజులు ఉపాధి హామీ ఇవ్వబడినప్పటికీ గత 20 సంవత్సరాలలో సగటు పనిదినాలు 56 - 65 రోజులకు మించలేదు. ఇప్పుడు రామ్ జి ద్వారా 125 రోజులు ఉపాధి కల్పించబడుతుందని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమే. ఎన్‌ఆర్‌ఈజీఏ చట్టాన్ని కూల్చివేస్తూ కొత్తగా చట్టాన్ని తీసుకురావడం ఒక చారిత్రక తప్పిదం. ఇదే విషయాన్నీ అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు ఎన్‌ఆర్‌ఈజీఏకు మద్దతునిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఒక బహిరంగలేఖ తెలిపారు. ఆలేఖలో ఎన్‌ఆర్‌ఈజీఏ రద్దును ˘నిర్మాణాత్మక విధ్వంసం̆ గా పేర్కొన్నారు కూడా. ప్రపంచంలోనే డిమాండు ఆధారంగా, చట్టబద్ధమైన ఉపాధి హక్కును అమలు చేయడంలో అతిముఖ్యమైన విధానంగా నిలిచిన ఎన్‌ఆర్‌ఈజీఏకు కట్టుబడి వుండాలని మోదీ ప్రభుత్వాన్ని కోరినారు. కేంద్ర ప్రభుత్వం నుండి హామీతో కూడిన నిధులు, సకాలంలో వేతనాలు మరియు పనిహక్కుపై స్పష్టమైన హామీతోను పునరుద్ధరించాలని కూడా లేఖ ద్వారా విజ్ఞప్తి చేసారు. తన అధికారాన్ని నిలుపుకోవాలనే రాజకీయ క్రీడలో భాగంగా నిధులు, ప్రాంతాలు, పనుల స్వభావాన్ని నిర్ణయించే రాంజీ చట్టాన్ని ఎన్నికల సమయంలో రాష్ట్రాల్లో నిధులు పంచి ఓట్లను ప్రభావితం చేయడానికి పన్నిన పన్నాగం అని చెప్పక తప్పదు. ఈ చట్టం పేదలపై జరిగిన దాడిగా భావించాల్సిందే. దీని రద్దుకు కార్మిక కర్షకులు సమైక్యంగా ఉద్యమించాల్సిందే.

## మహిళ పాడి రైతుల సాధికారతే లక్ష పతి దీదీ పథక లక్ష్యం




సమావేశంలో పాల్గొన్న మహిళా పాడి రైతులు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మహిళ పాడి రైతుల సాధికారత కోసమే లక్ష పతి దీదీ పథక లక్ష్యమని బుధవారం ఏరియా మేనేజర్ సాంబశివా రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్ లో బుధవారం మహిళా పాడి రైతుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ సాంబశివరెడ్డి మాట్లాడుతూ.....జై కా సంస్థ సహకారంతో శ్రీజ కంపెనీ మహిళా పాడి రైతులకు ఎంతో ఆర్థిక తోడ్పాటును అందిస్తూ మహిళా లో ఆర్థిక స్వావలం మన సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పాడిరంగముతో ముడిపడి ఉన్నందున పాడి పరిశ్రమ ద్వారా కుటుంబ పోషణ సులభతరం అవుతుందని ఆర్థిక అసమానతలు తొలగిపోవడానికి పాడి పరిశ్రమ ఊతమిస్తుందని సూచించారు. మహిళలు పాడి రంగంలో రాణిస్తూ భవిష్యత్తులో మరింత వెలుగుందేలా శ్రీజ డైరీలో పాలు పోసే ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్నదే తమ అభిమతం అన్నారు. అనంతరం సమ్మేళనంలో పాల్గొన్న లక్ష పత్తి ధీదీ లకు ఎగ్జిక్యూటివ్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఐబి ఎగ్జిక్యూటివ్ సహదేవరెడ్డి సూపర్వైజర్ హరీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పేరునే కొనసాగించాలి

నల్లచెరువు ఫిబ్రవరి:4 ప్రభాతవార్త



కరపత్రాలతో నిరసన తెలుపుతున్న సిపిఎం పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ బుధవారం వ్యవసాయ కూలీలతో కలిసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని. పేరు మార్పును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఈ సందర్భంగా కూలీలతో కలిసి నిరసన తెలియజేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా పేద ప్రజలకు అందవలసిన పథకాన్ని నిర్వీర్యం చేయడం తగదు అన్నారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచే ఉద్దేశంతో పేరు మార్పుతో తప్పుదోవ పట్టిస్తుందని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించేటట్లయితే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కొరత లేకుండా తగినంత నిధులు విడుదల చేయాలని అలాకాకుండా తమకు అనుకూలంగా పేర్లు మార్చుకుంటూ నిధులు కోత విధిస్తూ నిరుపేదలైనటువంటి వ్యవసాయ కూలీలను పొట్ట కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీనికి పూర్తిగా సిపిఎం పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఇకనైనా పేరు మార్పులు చేయడం మాని ఉన్న పథకాలకు సక్రమమైన రీతిలో నిధులు విడుదల చేయాలని లేని పక్షంలో కూలీలతో అనేక రకమైనటువంటి పోరాటాలకు సిద్ధపర సిద్ధ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శ్రీరాములు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## 15న 54 శివలింగాలకు సామూహిక ఏకవార రుద్రాభిషేకం



చంద్రమౌళీశ్వరస్వామి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీలక్ష్మీసత్యనారాయణస్వామి, శ్రీఉమాసహిత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 15వతేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 54 శివలింగాలకు సామూహిక ఏకవార రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ తెలియచేశారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీగణపతిపూజ, శ్రీఉమాచంద్ర మౌళీశ్వర స్వాముల వారికి షోడశోపచార పూజ, ఏకవార రుద్రాభిషేకము, పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నారు. అలాగే 54 శివలింగాలకు సామూహిక రుద్రాభిషేకము, పంచామృతాభిషేకము, అర్చనలు, మహా నైవేద్యము, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం, మహాశివరాత్రి వైభవం గురించి వివరించడం జరుగుతుందన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అర్ధరాత్రి 12 గంటల నుండి 2 గంటల వరకు లింగోద్భవ సమయున ఓంకారముతో నమఃశివాయతో జ్యోతులు వెలిగించడం జరుగుతుందన్నారు. ఈ సమయంలో పరమేశ్వరున్ని దర్శించుకున్న వారికి ఆయురారోగ్యాలు, ధన, కనక సిరిసంపదలు కలుగుతాయని శ్రీశివపురాణంలో చెప్పబడిందన్నారు. అలాగే ఈ నెల 16వతేదీ సోమవారం ఉదయం 11 గంటలకు ఉమాచంద్రమౌళీశ్వర స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శ్రీసాయిభక్త బృందం మహిళలచే శ్రీలలిత సహస్ర నామ పారాయణం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు స్వామివారి కళ్యాణంతో అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు రామకృష్ణశర్మ తెలియచేశారు.

## మట్టి నమూనా సేకరణపై శిక్షణా కార్యక్రమం

గుడిబండ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోమండల వ్యవసాయ అధికారి వీరనరేష్, ఎపిసిఎన్‌ఎఫ్ ఎడి రమేష్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందిక, రైతు సేవ కేంద్రం సిబ్బందికి మట్టి నమూనా సేకరణ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. అలాగే బూదిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ వీరనరేష్ రబీలో సాగుచేసిన వేరుశనగ పంటను సందర్శించి మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఎరువుల వాడకం, ఏపీ ఎయిమ్స్ యాప్ పాడి పంటలు, సబ్రిప్షన్, ఈ పంట నమోదు యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు .తెలియజేయడం జరిగింది. రైతు నమోదు చేయించుకుంటేనే పిఎం కిసాన్ 22వ విడత నిధులు రైతుల ఖాతాలో జమ అవ్వడం జరుగుతుందని, కావున రిజిస్ట్రేషన్ పెండింగ్లో ఉన్న రైతుల వివరాలన్నీ ఆయా రైతుసేవ కేంద్రం అధికారి వద్ద ఉన్నాయి. రైతులందరూ 1బి, ఆధార్ కార్డు, ఆధార్ లింక్డ్ మొబైల్ ను రైతు సేవ కేంద్రం అధికారి దగ్గరికి తీసుకెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడిని నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం పైపు దృష్టి సారించాలని, నానో యూరియాను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, ఏఈఓ మంజుల, ఎపిసిఎన్‌ఎఫ్ డిఎ రమేష్, క్లస్టర్ ఇంచార్జిలు రఘు, హనుమంతరాయప్ప, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రసూన, శివ, ప్రకాశ్, నాగేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లలిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.భాస్కర్

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ (ఎఫ్‌ఎసి) గా పి.భాస్కర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న కె.రమణ పదవీ విరమణ పొందడంతో అప్పటి నుంచి ప్రిన్సిపల్ లేకపోవడంతో పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న పి.భాస్కర్‌కు ఎఫ్‌ఏసి ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎగ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ జి.గుణశేఖర్ (ఐఎఎస్) ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌కు కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సిమ్స్ ఆస్పత్రిలో మొదటి క్యాన్సర్ ఆపరేషన్ విజయవంతం

- ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజు 61 ఏళ్ల మహిళకు క్యాన్సర్, చికిత్సతో కుటుంబసభ్యుల్లో ఆనందం.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త




క్యాన్సర్ ఆపరేషన్ చేయించుకుని డిశ్చార్జ్ అయినా రమాదేవి షిండేతో సిమ్స్ వైద్యులు

జిల్లా కేంద్రం బళ్లారి రోడ్ రాచానపల్లి సమీపంలో సిండికేట్ నగర్ వద్ద నూతనంగా నిర్మించిన సిమ్స్ 300 పడకల ఆసుపత్రిలో బుధవారం సిమ్స్ వైద్యులు మొదటి క్యాన్సర్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన ఆమె ను డిశ్చార్జ్ చేశారు. అనంత జిల్లాకు చెందిన రమాదేవి షిండే 61 ఏళ్ల మహిళ గత నెల రోజుల నుండి తీవ్రమైన కడుపు నొప్పి, మలవిసర్జన లేకపోవడం, ఆకలిగా లేకపోవడం, బరువు తగ్గడం, వంటి జబ్బు తో బాధపడేది . ఈవిషయమైఅనంతపురంలోని పలు ఆసుపత్రులను ఆమె సంప్రదించగా పెద్ద ప్రేగులో క్యాన్సర్ లాగా బ్లాకేజీలు ఉన్నట్లు తేలిందని అక్కడి వైద్యులు చెప్పారు. ఈవిషయమై ఆమె గత వారం క్రితం సిమ్స్ వైద్యులను సంప్రదించి తనకున్న వ్యాధి లక్షణాలను సిమ్స్ వైద్యులకు ఆమె వివరించారు. ఎడమవైపు పెద్దపేగు క్యాన్సర్ ఉండడం వల్ల పెద్దపేగులోని ప్రభావిత భాగాన్ని తొలగించడానికి శస్త్ర చికిత్స అవసరమని చికిత్స చేయకపోతే అడ్డంకులు మరింత పెరిగి ప్రాణాంతక సమస్యలు దారితీస్తాయని స్లోమా అవసరమవుతుందని అందువల్ల పెద్ద పేగులోని క్యాన్సర్ భాగాన్ని తొలగించడానికి మేము ఎడమవైపు హెమీ కొలెక్టమీ శాస్త్ర చికిత్స చేస్తామని సిమ్స్ వైద్యులు సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షాహిద్, క్రిటికల్ కేర్ సిబ్బంది డాక్టర్ ఏ. సంజనా, డాక్టర్ విజయ్, డాక్టర్ అరుణ్ క్లుప్తంగా రోగికి వివరించగా ఆమె ఆపరేషన్ కు సిద్ధమైంది. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ రోజు కి ఆపరేషన్ విజయవంతం అయ్యి ఆమె విజయవంతంగా డిశ్చార్జ్ అవ్వడం ఎంతో ఆనందంగా ఉందని రమాదేవి పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజు సిమ్స్ ఆస్పత్రిలోమొదటి క్యాన్సర్ కు ఆపరేషన్ రెండురోజులు ముందు నిర్వహించడం విజయవంతం అవ్వడం తొ ఎంతో ఆనందంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. పేద నిరుపేద ప్రజల ప్రాణాలు కాపాడటమే తమ లక్ష్యమని నాణ్యమైన వైద్యాన్ని సరసమైన ధరలకే సిమ్స్ లో అందిస్తామనియాజమాన్యం, వైద్యులు పేర్కొన్నారు

## ఆకుతోటపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



పొలం తీసుకున్న కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి మరియు ఇటుకలపల్లి గ్రామాలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో సాగుచేసిన వేరుశనగ పంట నందు పంటలు ఊడలు దిగు దశనందు ఎకరాకు 200 కేజీలు జిప్సం వేసుకున్నట్లయితే పొలం బాగా గుల్ల పారీ ఊడలు ఎక్కువగా వచ్చి, ఎక్కువ దిగుబడి వచ్చి, కాయ సైజు నాణ్యతగా ఉండి నూనె శాతం కూడా పెరుగును అని తెలియజేయడం జరిగినది అలాగే ప్రతి రైతు ఫార్మర్ యాప్ ను లింకు ద్వారా ప్రతి రైతుఇన్స్టాల్, చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము అని తెలియజేయడం జరిగినది అలాగేప్రతి రైతు మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. అలాగే ప్రతి రైతు రబీ సీజన్ నందు సాగుచేసిన పంటనుక్రాప్, బుకింగ్, చేసుకోవాల్సిందిగా కోరడమైనది ఇక మీదట ప్రతి రైతు కూడా మీరు తమ పంటను మీరే నమోదు చేసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఇస్తారు అధికారులు బి.మురళీకృష్ణ, భాగ్యశ్రీ, ఎం.పీ.ఈ.ఓ లు నలినాక్షి, శ్రావణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సర్వే కార్యక్రమాలను తనిఖీ చేసిన అధికారులు



సర్వే వివరాలను అడిగి తెలుసుకుంటున్న అధికారులు

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఇంచార్జ్ సీఈఓ వెంకట్ సుబ్బయ్య, మరియు డి డి ఓ నాగ శివలీల అనంత రూరల్ మండలం ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ లో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే లను బుధవారం తనిఖీ చేసి, పంచాయతీ సిబ్బంది ఈ సర్వేలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకి మోడీ తూట్లు



కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధి కూలీలు

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఉపాధి హామీకి మోడీ తూట్లు పొడుస్తున్నారని సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు)ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దవడుగురు మండల కేంద్రంలోని వీరభద్రస్వామిగుడి వద్ద జరుగుతున్న ఉపాధి పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య. ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి అన్నగిరి పద్మావతి మాట్లాడుతూ దేశంలోని నిరుపేదల వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు కితాబు ఇచ్చిందన్నారు. ఈ పథకానికి వి బి జీ రాంజీ అనే పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితిపై దెబ్బ కొట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందని ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మంచి నీళ్ల పార్వతి ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు, సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, తాడిపత్రి మండల కార్యదర్శి నాగరంగయ్య, పెద్దపప్పూరు మండల కార్యదర్శి పురుషోత్తం, సిపిఐ నాయకులు హుసేన్‌పీరా, నాగేంద్ర, ఆదినారాయణ, నాగరాజు, ఓబిరెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 04-02-2026 PM 10:41 Page 1



# రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -రేణుమాకులపల్లిలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులకు ఎలాంటి భూ సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ అన్నారు. మండలంలోనే తొలి రీసర్వే గ్రామమైన రేణుమాకులపల్లిలో బుధవారం



గ్రామసభలో మాట్లాడుతున్న ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్

గ్రామసభ నిర్వహించి తొలివిడతగా 56 మంది రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్ కుమార్, మండల సర్వేయర్ రత్నాకర్‌బాబుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 333 రైతుల ఖాతాలు ఉండగా అందులో 12 మంది చనిపోయారని మిగిలిన వాటికి సంబంధించి భూముల కొలతల్లో కొద్దిపాటి వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. ఈనెల 5వ తేదీ నుండి వాటిని సరిచేయడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఆన్‌లైన్‌లో సరైన వివరాలు నమోదు చేసిన తరువాత మిగిలినవారందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తామన్నారు. రైతుల ఈకేవైసీ పూర్తీ చేసి పాసుపుస్తకాలను అందిస్తున్నామని పాసుపుస్తకంలో రాజముద్ర, క్యూఆర్ కోడ్, తహశీల్దార్ సంతకం, భూమి స్కెచ్ ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమి వివరాలన్నీ తెలుసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగన్న, టీడీపీ నాయకుడు రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

రామగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



నసనకోట ముత్యాలమ్మ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

మండలంలో ప్రసిద్ధి చెందిన నసనకోట సమీపంలో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో బుధవారం హుండీని లెక్కించినట్టు ఈఓ వెంకటేశులు పేర్కొన్నారు. 43 రోజుల తర్వాత హుండీని లెక్కించామన్నారు. హుండీలో 3 లక్షల 28 వేల 510 రూపాయలు ఆదాయం వచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ లెక్కింపులో దేవాదాయ శాఖ అధికారి నరసింహారావు, ఆంధ్రగ్రామీణ బ్యాంకు సిబ్బంది, ముత్యాలమ్మపల్లి, నసనకోట గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళ అనుమానస్పద మృతి

రామగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మృతి చెందిన మహిళ

మండలంలోని ఏడుగుర్రాలపల్లి గ్రామానికి చెందిన ఓమహిళ మంగళవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఏడుగుర్రాల పల్లి గ్రామానికి చెందిన మాదిగ మంజుల(28) రాత్రి ఇంటిలో ఎవరులేని సమయంలో పిల్లల కోసం తెచ్చిన ట్యానిక్‌లతోపాటు పశువులకు, గొర్రెలకు వాడే మందులను కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త సుధాకర్ ట్రాక్టర్ డ్రైవర్ కావడంతో పనికి వెళ్లి వచ్చి చూసే సరికి మృతి చెంది ఉంది. వెంటనే భర్త అరుపులు విన్న స్థానికులు వెళ్లగా అప్పటికే ఆమె మృతి చెందింది. ఈ విషయం రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈమె మృతిపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# సున్నకల్లుహట్టి గ్రామంలో త్రాగునీటి సౌకర్యం ప్రారంభం

## విచ్చేసిన నాయకులకు గ్రామస్తులు సన్మానం



త్రాగునీటి సౌకర్యం ప్రారంభిస్తున్న దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని కే.శివరం గ్రామపంచాయతీ పరిధిలోని



నాయకులకు సన్మానం చేస్తున్న దృశ్యం

సున్నకల్లుహట్టి గ్రామంలో తీవ్రమైన త్రాగునీటిఎద్దడి ఉండడంతో స్థానిక కూటమి నాయకులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నాన్ డ్రాట్ నిధుల కింద తక్షణం రెండు రోజుల్లో బోర్ వేయడంతో సమృద్ధిగా నీరు పడడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కృష్ణమూర్తి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కే నరసింహమూర్తి, మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, జడ్పిటిసి పిఆర్ మూర్తి, మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, మండల డీలర్ల అధ్యక్షుడు తిప్పేస్వామి, చెరువు సంఘం అధ్యక్షులు గురుసిద్ధప్ప, ఈరమల్లప్ప, టిడిపి కల్చరల్ ఆర్గనైజ్ కార్యదర్శి పీలబండ రామన్న తదితరులు శివరం పంచాయతీ టిడిపి కన్వీనర్ చిక్కన్న సమక్షంలో బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి సీనియర్ నాయకులు లింగరాజు, గుజ్జారప్ప, డీలర్ లు రమేష్, గోవిందప్ప, టీచర్ గోవిందప్ప, ఈరముద్దన్న, ప్రభాకర్, జనసేన యువనాయకుడు శివకుమార్, పంచాయతీ కన్వీనర్ నాగరాజు, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గిరీష్, హనుమంతరాయ, మాజీ సర్పంచ్ పాంధురంగప్ప, రమేష్ ముత్తు రాజు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు గ్రామ టిడిపి నాయకులు మహిళలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా త్రాగునీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# బత్తలపల్లిలో ఈనెల 6న విక్షిత్ భారత్ రోజ్‌గార్ అజీవికా మిషన్ అవగాహన సదస్సు

## ఏర్పాట్లను పరిశీలించిన హరీష్ బాబు

బత్తలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



బత్తలపల్లిలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న హరీష్ బాబు తదితరులు

మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న విక్షిత్ భారత్ రోజ్‌గార్, అజీవికా మిషన్ (గ్రామీణ పథకం ( విబిజీ జి రామ్ జీ) పై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. బుధవారం బత్తలపల్లికి విచ్చేసిన హరీష్ బాబు అధికారులు, మండల బిజెపి నేతలతో కలిసి సదస్సు నిర్వహణ, సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి తదితరులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహనాయుడుతో పాటు కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సభా ప్రాంగణాన్ని హరీష్ బాబు పరిశీలించి, సభ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వేదిక ఏర్పాటు, భద్రతా చర్యలు, పార్కింగ్, తాగునీటి సౌకర్యం, విద్యుత్ ఏర్పాట్లు ప్రజలకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ విక్షిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రోజ్‌గార్, అజీవికా మిషన్ గ్రామీణ పథకాలు పేదలు, యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ పథకాలపై గ్రామీణ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై మంత్రి సత్య కుమార్ యాదవ్ సదస్సులో విస్తృతంగా వివరించనున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, కాకర్ల సురేంద్ర నాయుడు, బీజేపీ సీనియర్ నాయకులు వీరనారప్ప, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ఎం.చెర్లోపల్లి కేశనపల్లి వెంకట చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, కావేటి మల్లికార్జున, వడ్డే తిరుపతయ్య, సోమ్లా నాయక్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పన్నెండవ పిఆర్సీ కమీషన్‌ను నియమించి ముప్పైశాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

## స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు



గుట్టూరు పాఠశాలలో సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

పెనుకొండ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి పన్నెండవ పిఆర్సీ కమీషన్‌ను నియమించి ముప్పైశాతం మధ్యంతరభృతి వెంటనే ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కూల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదులో భాగంగా రాంపురం, కురుబవాండ్లపల్లి, మునిమడుగు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, వెంకటరెడ్డిపల్లి, శెట్టిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలు గుట్టూరు, మరవపల్లి, కొండంపల్లి, హనమపల్లి తదితర ప్రాథమిక పాఠశాలు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పదకొండవ పిఆర్సీ కాల పరిమితి 2023 జూన్ నాటికి ముగిసిందని 2023 జులై1నుండి పన్నెండవ పిఆర్సీ అమలు కావాల్సి వుండగా రెండున్నర సంవత్సరాలు దాటినా నేటికీ కనీసం పిఆర్సీ కమీషన్‌ను నియమించకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంతో నష్ట పోతున్నారన్నారు. ఇప్పటికే మూడు డిఎలు పెండింగ్ లో వున్నాయని జనవరినుండి మరొకడిఎఇవ్వాల్సి వుంటుందని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి సరెండర్ లీవ్‌బిల్లులు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బోధనేతర పనులవలన బోధనాసమయం వృధా అవుతున్నదని ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేసినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. టెట్ విషయంలో ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టెట్ మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిఎ బకాయిలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నరేష్ కుమార్, జిల్లా కార్యదర్శి మఠం రుద్రేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.విజయకుమార్, హెచ్.బాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యస్.రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వార్త "కథనానికి" స్పందన...!

ధర్మవరం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



గ్రానైట్ తవ్వకాలు జరిగిన కొండను పరిశీలిస్తున్న అధికారులు

ధర్మవరం మండలం వెంకట తిమ్మాపురం దర్శనమల గ్రామాల పరిసర ప్రాంతాల్లో 649 సర్వే నెంబర్ లో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా చాలా కాలంగా గ్రానైట్ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపిన సమాచారంతో బుధవారం వార్త దినపత్రికలో "కొండలు కరిగి పోతున్నా... కళ్ళు తెరవని అధికారులు" శీర్షికన కథనం ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించే సమయానికి అక్కడ పనులు నిర్వహిస్తున్న హిటాచి జెసిబి ట్రాక్టర్లు తదితర వాహనాలను అక్కడ లేకుండా ఇతర ప్రాంతాలకు తరలించి వడ్రంగి పని చేసుకుని వ్యక్తులు కొందరు అధికారుల ముందు ప్రత్యక్షమయ్యారు. తాము బ్రతుకుతెరువు కోసం వడ్రంగి పని చేసుకుంటున్నామని కల్లబొల్లి మాటలు చెప్పే ప్రయత్నం చేశారు. అయితే పరిస్థితి గమనించిన అధికారులు అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు నిర్వహిస్తున్న వారితో మాట్లాడి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎటువంటి తవ్వకాలు జరపకూడదని హెచ్చరించడంతోపాటు ఆ ప్రాంతం వదిలిపెట్టి వెళ్లాలని వారిని హెచ్చరించినట్టు రెవిన్యూ అధికారుల సమాచారం తెలిపారు. భవిష్యత్తులో అనుమతులు లేకుండా ఎటువంటి తవ్వకాలు జరపకూడదని అంతేకాకుండా వడ్రంగి పని చేసుకోవాలన్నా ప్రభుత్వా అనుమతులు తప్పనిసరి ఉండాలని తెలియజేసినట్లు రెవిన్యూ సిబ్బంది తెలిపారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం



డిప్యూటీ డిఈఓకు సన్మానం చేస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

గుత్తి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిగా పదవీ విరమణ పొందిన మల్లారెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ రవికుమార్‌లను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అదేవిధంగా ఈఈఎంటి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం పొందిన విద్యార్థిని సిద్ద జాహ్నవికు ట్రోఫీ, మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుభాన్, ఉపాధ్యాయులు సరిత, కాజాబాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:



వైద్యాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన జిల్లాలోని పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీలలో పనిచేస్తున్న వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సమీక్ష సమావేశానికి డీఆర్ఎంజీఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. జిల్లాలో బ్లడ్ బ్యాంకులకు అవసరమైన అన్ని సదుపాయాలను అమలు చేయాలని, వీలైనంత త్వరగా ప్రజలకు



సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు

అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డీసీహెచ్ఎస్‌కు సూచించారు. జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలను తగ్గించే దిశగా వైద్య ఆరోగ్య శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విస్తృతమైన సేవలు అందేలా చూడాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా చేపట్టాలని, ఈ వారం ప్రత్యేకంగా టీకా వారం కార్యక్రమాన్ని నిర్వహించి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజా బేగం, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ అధికారి శ్రీదేవి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల, డెమో అధికారి, జిల్లా వైద్య అధికారులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి తడక మహోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

బుక్కపట్నం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త



ఆల ప్రాంగణంలో శుభ్రపరుస్తున్న దృశ్యం

బుక్కపట్నం మండల పరిధిలోని చంద్రాయుని పల్లి గ్రామ సమీపంలో అడవులలో వెలిసిన చెన్నకేశవ స్వామి తడక మహోత్సవం ఏర్పాట్లను తరుగు వంశీయులు ముమ్మరంగా చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గత ఐదు రోజులుగా ఆలయానికి వెళ్లే రహదారి శుభ్రపరచడం, ఆలయం చుట్టుపక్కల కంపలు, పిచ్చి మొక్కలు, పొదలను తొలగించి శుభ్రపరుస్తున్నారు. ఈ పూజా కార్యక్రమానికి బుక్కపట్నం మండల ప్రజలతో పాటు పుట్టపర్తి, కొత్తచెరువు, ధర్మవరం, ముదిగుబ్బ, కదిరి, అనంతపురం, హిందూపురం తదితర ప్రాంతాల నుండే కాక ప్రక్క రాష్ట్రమైన కర్ణాటక నుండి సైతం పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేస్తారు. సుదూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తరుగు వంశీయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు చెన్న కృష్ణారెడ్డి తెలిపారు. వేలాదిగా విచ్చేయనున్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు, ఉదయం నుండి సాయంత్రం వరకు నిరంతర అన్నదాన కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున చేపట్టినట్టు ఆయన తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. కావున ప్రజలు అధిక సంఖ్యలో ఈ నూతన తడక మహోత్సవంలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ఎంపీపీ వైస్ ఎంపీపీల ఎన్నిక ఏకగ్రీవం

రొళ్ల ఫిబ్రవరి4 ప్రభాతవార్త:



ఎంపీపీ ఎన్నికకు చేతులెత్తి మద్దతు తెలుపుతున్న ఎంపీటీసీలు

గత కొద్ది రోజులుగా మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పై వైయస్సార్సీపి పార్టీ సభ్యులు తమ సొంత పార్టీ అభ్యర్థిపై అవిశ్వాస తీర్మానం ద్వారా నెగ్గారు. అప్పటి నుండి ఎంపీపీ, లేక మండల అభివృద్ధి కుంటుపడింది. దీంతో ఈ మేరకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి రామకృష్ణయ్య, స్థానిక తహసిల్దార్ షేక్షావలి, ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి, సమక్షంలో ఎంపీపీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికకు మొత్తం11 మంది వైసిపి పార్టీ ఎంపీటీసీలకు గాను 8 ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. దొడ్డేరి ఎంపీటీసీ, రొళ్ల ఎంపీటీసీ, మల్లినమడుగు ఎంపీటీసీలు గర్హాజరయ్యారు. 8మందిఎంపీటీసీలు హులికుంట పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు సుమకు చేతులెత్తి మద్దతు తెలుపగా మండల పరిషత్ అధ్యక్షురాలుగా సుమ గుడ్డుగుడికి పంచాయతీ ఎంపీటీసీ లింగరాజు వైస్ ఎంపీపీ1, రొళ్లఎంపీటీసీ సౌమ్యను వైస్ ఎంపీపీగా 2గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మడకశిరఅర్బన్ సీఐసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎన్నికలఅనంతరం మడకశిరవైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీ వైస్ ఎంపీపీ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని గెలుపొందిన సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి అనంతరాజు, వైసీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, గుడిబండ జడ్పిటిసి భూతరాజు, లీగల్ సెల్ అధ్యక్షులు అశ్వత్ నారాయణ, లాయర్ రంగనాథ్, మాజీ జెసిఎస్ కన్వీనర్ నాగేంద్ర, సర్పంచులు రవి, రాజన్న, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నిక పత్రాన్ని అందుకుంటున్న ఎంపీపీల దృశ్యం

# తిరుమల లడ్డు కల్తీచేయలేదని వైసీపీ ప్రమాణం చేసేకి సిద్ధమా

## పవన్ కళ్యాణ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తు ఊరుకోం

## జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకంమధు ఆగ్రహం

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త



మాట్లాడుతున్న జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

వైసీపీ వాళ్ల ఇటీవల తిరుమల లడ్డులో కల్తీచేయలేదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని లడ్డు కల్తీచేయలేదని వైసీపీ నాయకులు అలిపిరి మెట్ల వద్ద ప్రమాణం చేసేకి సిద్ధమా అంటూ జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైసీపీహయంలో చేసిన కల్తీనెయ్యి బట్టబయలు చేశామని, మా అధినేత పవన్ కళ్యాణ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. తిరుమల లడ్డులో కల్తీచేసినది వాస్తమని వైసీపీ నాయకులు ఇప్పటికైనా తప్పు ఒప్పుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వహాయంలో తిరుమల దేవస్థానంలో నెయ్యికు బదులు రసాయనాలతో కూడిన సింథటిక్ పదార్థాలు కలిగిన నెయ్యితో కల్తీలడ్డూలను తయారుచేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, ఆవులేదు, పాలులేదు, పెరుగు లేదు, మరి నెయ్యి ఎలా వచ్చిందో మీరు చేసిన వ్యవహారం ప్రజలందరికి తెలుసున్నారు. వెంకటేశ్వరస్వామి భక్తులను హిందూసాంప్రదాయాలను వైసీపీ వాళ్ల అపవిత్రం చేశారని ఇటీవల సిట్ దర్యాప్తులో లడ్డూతయారీలో ఒక్కచుక్క ఆవు పాలు లేకుండా కృత్రిమ నెయ్యి వాడారని కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నా వైసీపీ శ్రేణులు తప్పుదోవ పట్టిస్తున్నారని. వైసీపీ పాలనలో సకల శాఖలమంత్రిగా ఉన్న సజ్జలరామకృష్ణారెడ్డి కల్తీసహజమే అని చెబుతున్నారని ఇటువంటి వారిపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవశ్రీధర్ వ్యక్తిగత అంశాలను పార్టీకి రుద్దడం సరికాదని ఆయన వ్యక్తిగత విషయం అయినప్పటికి పార్టీకార్యక్రమాల్లో పాల్గొనవద్దని పార్టీ ఆదేశించిందని, త్రిసభ్యకమిటీతో ఆయన వ్యవహారంపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఎట్టకేలకు ఖరారైన తల నీలాలు ప్రోగు చేసుకునే హక్కు వేలం

## - ఈటెండర్ ద్వారా రూ. 31.11 లక్షలకు దక్కించుకున్న జగన్నాథం సురేష్- మరొక మారు వాయిదా పడిన ఆలయ భూముల కౌలుకు బహిరంగ వేలం

ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరిగిన వేలాల దృశ్యాలు

ఇదివరకే నాలుగైదు సార్లు వాయిదా పడుతూ వచ్చిన తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కు వేలం ఎట్టకేలకు ఖరారైంది. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో



దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ జి.మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో వివిధ బహిరంగ వేలాలు జరిగాయి. తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కుకు తొలుత బహిరంగ వేలం నిర్వహించగా 9 మంది డిపాజిట్ కట్టి పాల్గొన్నారు. అయితే వేలంపాట 23,20,000 రూపాయల వద్ద ఆగిపోయింది. దీంతో అధికారులు షీల్డ్ టెండర్ పెట్టెను తెరిచి చూడగా టెండర్లు పడలేదు. దీంతో ఇ టెండర్ టెక్నికల్ బిడ్ తెరవగా జేఎన్ఆర్ ట్రేడర్స్ కు చెందిన జగన్నాథం సురేష్ ఒక్కరే 31,11,111 రూపాయలకు టెండర్ వేసి ఉండడం, బహిరంగ వేలంలో సరైన పాట రాకపోవడం, షీల్డ్ టెండర్లు దాఖలు కాకపోవడంతో ఇటెండర్లో ఎక్కువ మొత్తానికి దాఖలైన టెండరు గత సంవత్సరము పాట కంటే ఎక్కువ ఉన్నందున ఆ టెండర్ను ఖరారు చేశారు. అనంతరం పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కుకై ఏర్పాటు చేసిన షీల్డ్ టెండర్ పెట్టెను తెరువగా ఒక్క టెండర్ కూడా లేకపోవడంతో బహిరంగ వేలం నిర్వహించారు. 6 మంది డిపాజిట్లు కట్టి పాల్గొనగా ఆమిద్యాల పెన్నప్ప గరిష్టంగా 2,40,000 రూపాయలకు వేలం పాడగా అతనికే వేలంను ఖరారు చేశారు. కాగా 13082025 నుండి 04022026 వరకు ప్రోగు చేసిన తలనీలాల విక్రయానికి వేలం నిర్వహించాల్సి ఉండగా వివిధ కారణాలతో నిర్వహించలేదు. మధ్యాహ్నం దేవస్థానంకు సంబంధించిన భూములను కౌలుకు ఇచ్చేందుకు వేలం నిర్వహించగా గుత్తదారులు ఎవ్వరూ వేలంలో పాల్గొనడానికి ముందుకు రాకపోవడంతో అధికారులు ఆ వేలాన్ని వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.విజయ భాస్కర్, రాయంపల్లి రేగాటి నాగరాజు, మోపిడి గోవిందు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

గుత్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని తొండపాడు గ్రామంలో బుధవారం రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల సొంత భూములకు వైఎస్ జగన్ ఫోటో పెట్టుకుని పంపిణీ చేశారని విమర్శించారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, పార్టీ కన్వీనర్ లక్ష్మీరంగయ్య, చినరెడ్డి యాదవ్, డీలర్ మద్దిలేటి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మృతి

కంబదూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



కేబీ నాగేంద్ర (ఫైల్ ఫోటో)

కంబదూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేబీ నాగేంద్ర (57) మంగళవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు .రఘువీరా రెడ్డి మంత్రిగా పనిచేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలందించి మంచి నాయకునిగా గుర్తింపు పొందారు. కేబీ నాగేంద్ర మృతి పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయనకు భార్య కుమారుడు , కుమార్తె ఉన్నారు. తమను ఆదుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## తమ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఎస్టి గురుకుల పాఠశాల పూర్తి నిర్మాణానికి సహకరించండి

### ముద్దినాయనపల్లి గ్రామస్తుల వినతి



ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్పను సన్మానిస్తున్న ఎస్టి నాయకులు

**కళ్యాణదుర్గం రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

తమ గ్రామంలో గత కొన్నేళ్లుగా నిర్మాణ దశలో ఆగిపోయిన ఎస్టి గురుకుల పాఠశాల పూర్తికి సహకరించాలని ముద్దినాయన పల్లి గ్రామస్తులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్పకు బుధవారం విన్నవించారు వివరాల్లోకెళ్తే రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియమింపబడిన వెంకటప్ప బుధవారం నియోజకవర్గ పరిధిలోని ముద్దినాయన పల్లి గ్రామంలో పర్యటించారు గ్రామంలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో 9 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం ప్రారంభించిన గురుకుల పాఠశాల భవనాలు నిర్మాణంలో అర్థాంతరంగా ఆగిపోయాయి కొన్నేళ్లుగా పనులు నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ కళ్యాణదుర్గంలో వసతి గృహంలో ఉంటున్నారు సమస్య పట్ల ఆయన సానుకూలంగా స్పందిస్తూ భవన నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు మరియు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాలుగా తన సహకారం అందిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు ప్రభుత్వ సహకారంతో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని వారికి ఆయన తెలియజేశారు. తమ గ్రామానికి వచ్చిన సందర్భంగా పూలమాలలు శాలువాలతో ఘనంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎరుకుల శ్రీనివాసులు తిప్పే స్వామి ధను నాయక్ ముసలప్ప మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం

### -ఆమిద్యాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

**ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



అవగాహన ర్యాలీ దృశ్యం

క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యమని రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌వో నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ శేఖర్ అన్నారు. మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో బుధవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో కూడా అనేక మంది ప్రాణాలు పోవడానికి ముఖ్యమైన వ్యాధులలో క్యాన్సర్ ప్రధానమైందన్నారు. క్యాన్సర్ రావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయని అందులో పురుషులు గుట్కా, ఖైనీ, పొగాకు లాంటివి వాడటంవల్ల ఓరల్ క్యాన్సర్ వస్తోందన్నారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ లాంటి క్యాన్సర్లు సోకుతున్నాయన్నారు. ఎన్‌సీడీసీడీ సర్వేలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి క్యాన్సర్ పరీక్షలు చేస్తున్నారని 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి మహిళ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జంక్ ఆహార పదార్థాలు తినవద్దని, ప్లాస్టిక్ వినియోగించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో భవాని, ఏఎన్ఎం ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ బాబును అరెస్ట్ చేయాలి

**రాయదుర్గం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



మోహన్ బాబు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులతోపాటు ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా నాయకులు వినోదులను మోహన్ బాబు యూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును కేసులు నమోదు చేయడమే కాకుండా అరెస్టు చేసి రిమాండ్ కి తరలించాలి. గత కొన్ని నెలలుగా తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల దోపిడీ ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో 26 కోట్ల రూపాయలు అధికంగా వసూలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ సిస్టం చేస్తూ వసూలు చేసిన డబ్బులు విద్యార్థులకు తిరిగి వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులు వెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 16 లక్షల రూపాయలు ఈ మధ్యకాలంలోనే యూనివర్సిటీకి జరిమానా విధించింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిమానా విధించినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యల తీరు మారకపోవడంతో నిన్నటి రోజున తిరుపతి కలెక్టరేట్ వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యులు వసూలు చేస్తున్న అక్రమ ఫీజులు అరికట్టాలని ధర్నా చేసి వెళ్తున్న అనంతరం నాయకులను వారి ద్విచక్ర వాహనం పడదోసి వాళ్లను కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం దారుణం అన్నారు మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు దురాగాతలను ఖండించారు.. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు మోహన్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి. అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకుల పైన దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత గారిని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలి. సచిన్. అజయ్ మారుతీ శంకర్. సురేష్. దినకర్. నాయకులు తరుణ్. రాజు. మున్నా. బాను.కుమార్నాయక్. నాగయ్యా. తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

**రొళ్ల ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్సీ

మండలంలోని పిల్లుగుండ్లు గొల్లహట్టి గ్రామ టిడిపికి చెందిన సిద్ధప్ప కుమారుని వివాహ మహోత్సవ గ్రామస్తుల సమక్షంలో బుధవారం జరిగింది. సిద్ధప్ప పిలుపు మేరకు ఈ వివాహ వేడుకల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి, నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్చర్యాలతో దీవించాలని దంపతులను దీవించారు. నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల కన్వీనర్ ఈరన్న, క్లస్టర్ ఇంచార్జ్ భరత్, తదితర స్థానిక నేతలు పాల్గొన్నారు.

## జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ అవగాహనా ర్యాలీ

### క్యాన్సర్ సహా దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఆరోగ్య శాఖ



ఎన్ సి డి స్క్రీనింగ్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**

జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధులు (ఎన్‌సీడీలు) స్క్రీనింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్‌తో పాటు రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన పెంపొందించడం, ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ



క్యాన్సరు దీర్ఘకాలిక రోగాలపై మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు పైబడిన వారిలో మొత్తం లక్ష్య జనాభా 16,04,565 మంది కాగా, ఇప్పటివరకు 3,41,441 మందికి ఎన్‌సీడీ స్క్రీనింగ్ పూర్తిచేశా మన్నారు. స్క్రీనింగ్‌లో భాగంగా 60,144 రక్తపోటు కేసులు, 43,008 మధుమేహ కేసులు గుర్తించినట్లు వెల్లడించారు. అలాగే నోటి క్యాన్సర్ అనుమానిత కేసులు 146, స్తన క్యాన్సర్ అనుమానిత కేసులు 199, గర్భాశయ ద్వారము క్యాన్సర్ అనుమానిత కేసులు 162 గుర్తించినట్లు తెలిపారు. ఈ అవగాహనా ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి డాక్టర్ సురేష్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సునీల్, ఎపిడెమియాలజిస్ట్ బాలాజీ నాయక్, అర్బన్ పుట్టపర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భావ్యతో పాటు పుట్టపర్తి, బుక్కపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఎనుములపల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులు, సిబ్బంది మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం, పొగాకు వినియోగాన్ని పూర్తిగా నివారించడం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందిస్తున్న ఎన్‌సీడీ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని జిల్లా ఆరోగ్య శాఖ వారు సూచించారు. ఆరోగ్యవంతమైన, క్యాన్సర్‌పై అవగాహన కలిగిన శ్రీ సత్యసాయి జిల్లా నిర్మాణమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

## వైసిపి సీనియర్ నేత మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రఘునాథ్ రెడ్డి అనారోగ్యంతో మృతి..

**కొత్తచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



జి.రఘునాథ్ రెడ్డి ఫైల్ ఫోటో

కొత్తచెరువు మండలం కోడపగానిపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు జి రఘునాథ్ రెడ్డి ఊపిరితిత్తులు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో అనంతపురం లో ఓ ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు బంధువులు తెలిపిన వివరాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలం, కో డప గాని పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నేత కేసాపురం మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ గంగుల కుంట రఘునాథ రెడ్డి బుధవారం మృతి చెందారు ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు సురేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి ఒక కుమార్తె కలరు ఆయన మంచి వ్యక్తిత్వం గల మృదు స్వభావి స్నేహశీలి సుదీర్ఘ రాజకీయ అనుభవజ్ఞుడు బడుగు బలహీన వర్గాలు లో మంచి పేరు సంపాదించుకున్న రాజకీయ నేత అయిన ఆయన గతంలో 1983 సంవత్సరంలో అప్పటి గోరంట్ల అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి స్వల్ప ఓట్లు తేడాతో ఓడిపోయారు అనంతరం సుదీర్ఘంగా 25 సంవత్సరాలు పాటు కోడపగానిపల్లి సర్పంచ్‌గా పనిచేశారు పెనుగొండ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పనిచేశారు చివరిగా కేసాపురం సింగల్ విండో ప్రెసిడెంట్ గా పని చేశారు ఇంతటి సుదీర్ఘ అనుభవం ఉన్న లీడర్ కోల్పోవడం పార్టీకి తీరని లోటని పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి మండల అధ్యక్షులు గాయత్రి రెడ్డప్ప రెడ్డి అన్నారు పలువురు నేతలు ఆయన స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు మండలంలో చాలామంది నాయకులు ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆయనఆత్మకు శాంతి చేకూరాలని కోరారు ఇంతటి అనుభవం కలిగిన నాయకున్ని పార్టీ కోల్పోవడం పార్టీకి తీరని లోటు పలువురు నేతలు అంటున్నారు ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న ఆయనను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు.

## కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన పరిగి బీజేపీ నాయకుడు వేణుగోపాలరావు



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**పరిగి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):**

పరిగి మండల కేంద్రంలో యూనియన్ బడ్జెట్ 2026 2027 కు సంబంధిన విషయాలను మీడియా సమావేశం నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గల (ఎన్ డి ఎ) ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ గురించి బిజెపి నాయకులు పరిగి వేణుగోపాల్ రావ్ మాట్లాడుతూ దేశంలో గల అన్ని రంగాలకు అభివృద్ధి వైపు తీసుకువెళ్లి ప్రపంచంలో మన ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం చేసి యువతకు ఉపాధి అవకాశాలు , పరిశ్రమల అభివృద్ధి ,వ్యవసాయ అభివృద్ధి , మహిళా సంక్షేమం, వైద్యం, రక్షణ ,విద్యా, పర్యాటకం, దేశంలో మౌలిక వసతుల పెరుగుదల, దేశీయ మార్కెట్లో మన మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు మార్కెట్ కల్పన, ఇలా ప్రతిఒక్క రంగంలో ముందుకు వెళ్తూ సంపూర్ణ ప్రజారంజకమైనదిగా ఉందని వికసిత్ భారత్ బడ్జెట్ గా అభివర్ణించారు ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు ఎన్ ఎల్.మూర్తి, సంపత్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్.మూర్తి, శ్రీమతి యశోద, నరసింహప్ప, ప్రసాద్, దిలీప్, సురేంద్ర, కొండూరు శివ, మరియు మహిళలు పాత్రికేయ సోదరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తకి ఎమ్మెల్యే నివాళులు

**కొత్తచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.**



తెదేపా కార్యకర్త మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె దృశ్యం

కొత్తచెరువు ఇరగంపల్లికి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మాజీ ఎంపీటీసీ జయరాములు తండ్రి ఆంజనేయులు బుధవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించారు . ఆ కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడం బాధాకరమని, కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలెమ్మ జాతర వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

**డి.హిరేహాళ్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



గ్రామ దేవత వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, రాయదుర్గం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, బళ్లారి నగర మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు సోమశేఖర్ రెడ్డి గ్రామదేవత మలెమ్మ ఊరుదేవర జాతర వేడుకల్లో పాల్గొని అమ్మవారికి పూజలు చేయించి మొక్కలు తీర్చుకున్నారు. బుధవారం డి. హిరేహాళ్ మండలం జాజరకల్లు గ్రామంలో జరిగిన మలెమ్మ గ్రామ దేవత ఊరుదేవర వేడుకలకు ఆ గ్రామ బిజెపి నాయకులు సర్పంచు శ్రీనివాసులురెడ్డి ఆహ్వానం మేరకు వారు పార్టీ శ్రేణులు రాళ్ల తిమ్మారెడ్డి తదితరుల తో కలిసి అమ్మవారి జాతరలో పాల్గొని వేడుకలను తిలకించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు జరిపించి ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి జాతర జరుపుకొని గ్రామ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాసింపీర, వెంకటేశులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**అగళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి ఉన్నత పాఠశాలలో 6వ తేది శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 1 గంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ మెగా వైద్య శిభిరాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సహకారంతో జడ్పిటిసి ఉమేష్ ఉచిత కంటి వైద్య శిభిరాన్ని శంకర్ కంటి ఆసుపత్రి బెంగుళూరువారి సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి శుక్లం ఉన్నవారికి ఆపరేషన్ పేదవారికి ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిభిరంలో కంటి ఆపరేషన్‌కు అర్హులైన వారిని అదే రోజు లేదా తర్వాతి రోజు బెంగులూరుకు తీసుకెళ్తామన్నారు. ఆపరేషన్ అనంతరం కళ్లకు ఉచిత లెన్స్ అమర్చబడునని తెలిపారు. బెంగళూరులో కంటి వైద్యం కోసం వెళ్లిన వారికి భోజనం తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్‌లు ఈ శిభిరంలో చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు ఇస్తారు. శిబిరంకు వచ్చువారు తలస్థానం చేసి శుభ్రమైన బట్టలు ధరించి రావాలన్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన ప్రతి ఒక్కరు రెండు ఫోన్ నెంబర్లు, రెండు ఆధార్‌కార్డు జెరాక్సులు, రెండు రేషన్‌కార్డు జెరాక్సులు ఉండాలన్నారు. చిన్న పిల్లలకి వికలాంగులకు శిభిరంలో తగిన ప్రాధాన్యత ఇస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి ఉమేష్ కోరారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

### సర్వసభ్య సమావేశంలో అధికారులకు సూచన

**పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త:**

మండలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా వేసవి నీ దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో చర్యలు చేపట్టాలని సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో అధికారులకు సూచించారు. బుధవారం పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ , ఎంపీపీ ఏవి రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామిరెడ్డి, విజయ్ కుమార్, పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో పంచాయతీ గ్రామాల్లో ఎక్కడ తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆయా సర్పంచ్ లకు కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లోని క్లాపు మిత్రాలకు ప్రతినెలా జీతాలు సక్రమంగా చెల్లించాలని వారి జీతాలకు నిధులు లోటు లేకుండా చూడాలని , అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 15 నుండి 65 సంవత్సరాలు చదువు రాని వారి జాబితాను గుర్తించి ఆధార్ తో పాటు రిజిస్ట్ రిజిస్ట్రేషన్ చేయాలని గ్రామాల్లో త్వరలో చేపట్టనున్న సమగ్ర సర్వే కు అందరు సహకరించాలని, దీని వలన భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు పొందే అర్హత లభిస్తుందని తెలిపారు. ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పనులు మార్చి 31కి ముగుస్తాయని ఏప్రిల్ నుండి 125 రోజులు పాటు జీ, రాంజీ ఉపాధి పనులు ఉంటాయని దానిని వినియోగించుకోవాలని, రైతులకు ఖరీఫ్, రబీ, సీజన్లో ఇబ్బందులు లేకుండా ఈ పథకానికి హాలిడే ప్రకటిస్తారని. రైతులకు ఫారం ఫండ్స్, త్రవ్వుకోవడానికిఅనుమతులు ఇస్తున్నారని వాటిని వినియోగించుకోవాలని, మార్చి 30 లోపు గృహ నిర్మాణ లబ్ధిదారులు వాటిని పూర్తి చేసుకోవాలని, పెన్షన్లు, సచివాలయ ,ఉద్యోగుల పనితీరుపై ఐ వి ఆర్ కాల్స్ వస్తున్నాయని మండలంలో అమ గొండ పాల్యం గ్రామంలో, నెట్వర్క్ రాక రేషన్ పంపిణీ విషయంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలియజేశారని, అదేవిధంగా పెడపల్లి సచివాలయం టూలో సచివాలయ ఉద్యోగుల పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారని ఆ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. సచివాలయంలో మూడు నుండి ఐదు గంటల వరకు ప్రజా సమస్యలను స్వీకరణ ఉంటుందని, వాట్సాప్ ఈ గవర్నెన్స్ ద్వారా సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవ్య, వైద్య, విద్య,గృహ నిర్మాణ, వ్యవసాయ, ఉపాధి హామీ, రెవెన్యూ శాఖ, ఉద్యాన,తదితర శాఖల సిబ్బంది, మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోనేటి నాయుని పాల్యంలో గ్రామసభ

**కనగానపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కోనేటి నాయుని పాల్యం గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ రైతులతో తహసిల్దార్ జీవి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో భూ రీ సర్వే పూర్తి అయిందని రైతులు పట్టాదారు పాసు పుస్తకంలో ఏవైనా తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను ఆయన కోరారు. అనంతరం రైతుల నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. త్వరగా వీటిని సరిదిద్ది రైతులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మారుతి ప్రసాద్, పెద్దన్న, చంద్ర, గ్రామ సర్వేయర్ శ్రీ లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.



రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తహసిల్దార్ జీవి ప్రసాద్

## విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగును

### - కొత్తచెరువు శ్రీ చైతన్య బ్రాంచ్ నందు డాక్టర్ బి.ఎస్.రావు జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణ

### - హాజరైన ఎస్పీ సతీష్ కుమార్ ,ఆర్డిఓ సువర్ణ ఉమ్మడి అనంతపురం జిల్లాల ఏజీఎం సుబ్బారెడ్డి

**కొత్తచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



జోనల్ క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎస్పీ, ఆర్డీవో, ఏజీఎం, ప్రిన్సిపాల్

విద్యార్థులు విద్యతోపాటు క్రీడా పోటీల్లో రాణించినప్పుడే ఆరోగ్యంతో పాటు శారీరక, మానసికం ఉల్లాసం కలుగుతుందని జిల్లా ఎస్పీ సతీష్ బాబు అన్నారు బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా





క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎస్పీ సతీష్ కుమార్, ఏజీఎం సుబ్బారెడ్డి తదితరులు దృశ్యం

కొత్తచెరువు శ్రీ చైతన్య స్కూల్ నందు డాక్టర్ బి.ఎస్.రావు జోనల్ స్పోర్ట్స్ మీట్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ సతీష్ బాబు, ఆర్డీవో సువర్ణ, ఉమ్మడి అనంతపురం జిల్లాల శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం సుబ్బారెడ్డి విచ్చేశారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు ప్రారంభించారు హిందూపురం,గోరంట్ల, కదిరి, కొత్తచెరువు బ్రాంచ్‌ల కి చెందిన విద్యార్థులు ఈక్రీడాపోటీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడా పోటీల్లో రాణించడం వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగును అలాగే శారీరక ఎదుగుదల తో పాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందు ను జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన లక్ష్యం కోసం గోల్ ఉండాలన్నారు విద్యార్థులు మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కలలను సహకారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు తల్లిదండ్రులు మైనర్ విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదన్నారు ప్రతి విద్యార్థి ఇంట్లో ద్విచక్ర వాహనాలు వాడే తల్లిదండ్రులు తప్పకుండా హెల్మెట్ ఉపయోగించాల న్నారు విద్యార్థులకు వాలీబాల్, కోకో, త్రోబాల్, అథ్లెటిక్స్, తదితర క్రీడా పోటీలు వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించా రు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో నాలుగు బ్రాంచ్‌లు ప్రిన్సిపాల్‌ను ఇన్చార్జిలు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఎస్‌పి చేతుల మీద అవార్డు అందుకున్న ఏబి పీఎం

**బత్తలపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

పోస్టల్ ఖాతాదారుల తో గ్రామీణ జీవిత బీమా పాలసీలు చేయించడంలో ముందంజలో ఉన్న ఏబిపియం ప్రకాష్ కు పోస్టల్ ఎస్పి రెడ్డి భాష అవార్డు అందజేశారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లి లోని హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్టల్ ఎస్పిరెడ్డిభాష, ఐపీఓరాజేష్ చేతుల మీదుగా మాల్యవంతం ఏబీపీఎం ప్రకాష్ కు అవార్డు అందజేశారు. ధర్మవరం డివిజన్లో బత్తలపల్లి మండలానికి చెందిన ఏబిపిఎం ప్రకాష్ ఆర్పిఎల్ఐ,పిఎల్ఐ తదితర పోస్టల్ బీమా పథకాలను చేయించడంలో ముందంజలో నిలిచినందుకు పోస్టల్ ఎస్పీ అభినందిస్తూ అవార్డును అందజేశారు.

## పారదర్శకంగా వేగవంతంగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి (కలెక్టరేట్), ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**



మీసేవ ఆపరేటర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లాలో మీసేవ సర్వీసుల ద్వారా పారదర్శకంగా వేగవంతంగా ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మీ సేవ ఆపరేటర్లుకు ఆదేశాలిచ్చారు. బుధవారం కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ మౌర్య



హాజరైన మీసేవ ఆపరేటర్లు

భరద్వాజ్, డిఆర్ఓ, వివిధ డివిజన్లో ఆర్డీవోలతో మీ సేవ ఆపరేటర్ల సమావేశం కలెక్టరేట్లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మ్యూటేషన్, కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, జనన తేదీ ధృవీకరణ పత్రాలు వంటి ముఖ్యమైన రెవెన్యూ సేవలను ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం, పారదర్శకంగా, వేగవంతంగా అందించాల్సిన బాధ్యత మీసేవా కేంద్రాలదని తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవల అమలులో నిబంధనల ఉల్లంఘన, నిర్లక్ష్యం లేదా అవకతవకలకు తావు లేకుండా పనిచేయాలని హెచ్చరించారు. మీసేవా కేంద్రాలపనితీరుపైనిరంతరపర్యవేక్షణ ఉంటుందని,నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, ధర్మవరం ఆర్డీవో మహేష్, పెనుకొండ ఆర్డీవో ఆనంద్, కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ,మీ సేవా సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థినీలకు డ్రోన్ వినియోగంపై శిక్షణ

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



డ్రోన్ వినియోగంపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థినీలకు డ్రోన్ల వినియోగం పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గుంతకల్లు ఎస్ కేపి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు డ్రోన్ ప్రయోగాత్మకంగా పంచేసి విధానాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ హర్షలత , పలువురు అధ్యాపక సిబ్బంది విద్యార్థినీలకు డ్రోన్ పై శిక్షణ ఇచ్చారు . థియరీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించి చివరి రోజు సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

